# Frequently Asked Questions | తరచుగా అడిగే ప్రశ్నలు

## A. Eligibility & Enrolment | అర్హత & నమోదు

**E1:** Who all are covered under this Group Health Insurance Scheme?

| S No | Type of Family | Description |
|---|---|---|
| 1 | Regular and Deputation Employee Families | (1+5): Self (Employee), Spouse, Children including adopted Children, Parents / Adoptive parents and in-laws / Parents in respect of Women employees. |
| 2 | Retired (GPF Service Pensioners and EPF Pensioners) | (1+1) Self + Spouse |
| 3 | Family Pensioners (GPF & EPF) | (1): Self |

**తె1:** ఈ గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ పథకం కింద ఎవరు కవర్ చేయబడతారు?

కుటుంబ నిర్మాణం ఆధారంగా కవరేజ్కు సంబంధించిన వివరణ క్రింద ఇవ్వబడింది.

| సీరియల్ నెం. | కుటుంబ నిర్మాణం | వివరణ |
|---|---|---|
| 1 | రెగ్యులర్ మరియు డిప్యూటేషన్ ఉద్యోగుల కుటుంబాలు | (1+5): స్వయం (ఉద్యోగి), జీవిత భాగస్వామి, దత్తత పిల్లలను కూడా కలుపుకొని పిల్లలు, తల్లిదండ్రులు / దత్తత తల్లిదండ్రులు మరియు మహిళా ఉద్యోగులు అయితే అత్తమామలు / తల్లిదండ్రులు |
| 2 | పదవీ విరమణ పొందిన (GPF సర్వీస్ పెన్షనర్లు మరియు EPF పెన్షనర్లు) | (1+1) స్వయం + జీవిత భాగస్వామి |
| 3 | కుటుంబ పెన్షనర్లు (GPF & EPF) | (1): స్వయం |

**E2:** What is Sum Insured (SI)?

Sum Insured is the maximum amount TATA AIG will pay for any eligible claims during the policy period. Under this policy you have been insured for Rs 5 Lac Family Floater Sum Insured.

**తె2:** సమ్ ఇన్సూర్డ్ అనగా ఏమిటి?

సమ్ ఇన్సూర్డ్ అనేది పాలసీ కాలవ్యవధిలో అర్హత గల ఏదైనా క్లెయిమ్కు సంబంధించి TATA AIG చెల్లించే గరిష్ఠ మొత్తం. ఈ పాలసీ కింద మీకు రూ. 5 లక్షల ఫ్యామిలీ ఫ్లోటర్ సమ్ ఇన్సూర్డ్_ బీమా కల్పించబడింది.

**E3:** What is Family Floater Sum Insured?

In a family floater policy, all family members under the policy have a single sum insured limit which may be utilised by any or all members. The ₹5 lakh is not per person, but shared among all members. Any member can use the coverage until the total limit is exhausted.

**తె3:** ఫ్యామిలీ ఫ్లోటర్ సమ్ ఇన్సూర్డ్ అనగా ఏమిటి?

ఫ్యామిలీ ఫ్లోటర్ పాలసీలో, పాలసీ కింద ఉన్న కుటుంబ సభ్యులందరికీ ఒకే సమ్ ఇన్సూర్డ్ పరిమితి ఉంటుంది, దీనిని ఏ ఒక్క సభ్యుడు లేదా అందరూ కలిసి వినియోగించుకోవచ్చు. రూ. 5 లక్షలు ఒక్కొక్క వ్యక్తికి కాకుండా, కుటుంబ సభ్యులందరికీ ఉమ్మడిగా వర్తిస్తుంది. మొత్తం పరిమితి పూర్తిగా వినియోగించబడే వరకు ఏ కుటుంబ సభ్యుడైనా ఈ కవరేజ్ను ఉపయోగించుకోవచ్చు.

**E4:** What will happen once Sum Insured of Rs 5 Lac is exhausted?

Once Sum Insured is exhausted then any claim arises needs to borne by employee.

**తె4:** రూ. 5 లక్షల సమ్ ఇన్సూర్డ్ పూర్తిగా వినియోగించబడిన తర్వాత ఏమి జరుగుతుంది?

సమ్ ఇన్సూర్డ్ పూర్తిగా ఖర్చయిన తర్వాత, ఏర్పడే ఏదైనా క్లెయిమ్కు సంబంధించిన ఖర్చులను ఉద్యోగి స్వయంగా భరించాల్సి ఉంటుంది.

**E5:** What is Corporate Buffer? How do I get Corporate Buffer?

Corporate Buffer is an extra coverage amount provided by your company, which can be used only after your base Sum Insured (SI) is zero and with HR approval.

<u>How does it work:</u>

- Once your base Sum Insured is fully exhausted, you can get up to ₹5 lakh per family from the Corporate Buffer with HR approval
- If you need more than ₹5 lakh, it will be allowed only for Critical Illness or Terminal Illness, and must have HR approval

<u>Important Notes:</u>

- Corporate Buffer cannot be used for capped ailments like Maternity, Cataract, or any benefit restricted by sub-limits
- Overall corporate floater limit: ₹20 Crore

**తె5:** కార్పొరేట్ బఫర్ అనగా ఏమిటి? నేను కార్పొరేట్ బఫర్ను ఎలా పొందాలి?

కార్పొరేట్ బఫర్ అనేది మీ సంస్థ అందించే అదనపు బీమా కవరేజ్ మొత్తం. మీ ప్రాథమిక సమ్ ఇన్సూర్డ్ (SI) పూర్తిగా ఖర్చై (సున్నా అయిన) తర్వాత మాత్రమే, అలాగే HR ఆమోదంతో మాత్రమే దీనిని ఉపయోగించుకోవచ్చు.

ఇది ఎలా పనిచేస్తుంది:

- మీ ప్రాథమిక సమ్ ఇన్స్యూర్డ్ పూర్తిగా ఖర్చైన తర్వాత, HR ఆమోదంతో ప్రతి కుటుంబం గరిష్ఠంగా రూ. 5 లక్షల వరకు ఈ అదనపు బీమా కవరేజ్ను పొందవచ్చు
- మీకు రూ. 5 లక్షలకు మించి కవరేజ్ అవసరమైతే, అది కేవలం తీవ్రమైన వ్యాధి లేదా తుదిదశ వ్యాధి సందర్భాల్లో మాత్రమే, అదీ HR ఆమోదంతోనే అనుమతించబడుతుంది

ముఖ్యమైన గమనికలు:

- ఈ అదనపు బీమా కవరేజ్ను ప్రసూతి, క్యాటరాక్ట్ (శుక్లం) వంటి పరిమితి ఉన్న వ్యాధులు లేదా ఉప-పరిమితులతో పరిమితం చేయబడిన ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం వీలుకాదు
- మొత్తం కార్పొరేట్ ఫ్లోటర్ పరిమితి: రూ. 20 కోట్లు

**E6:** What is Critical Illness?

Critical Illness refers to any of the following (as defined in policy wording):

- Blindness
- Cancer
- Open Chest CABG
- Creutzfeldt Jakob Disease
- Kidney Failure requiring regular dialysis
- Open Heart Valve Replacement/Repair
- Major Organ Transplant
- Motor Neuron Disease with permanent symptoms
- Multiple Sclerosis with persisting symptoms
- First Heart Attack (Myocardial Infarction of specific severity)
- Permanent Paralysis of Limbs
- Primary Pulmonary Hypertension
- Progressive Scleroderma
- Stroke with permanent symptoms
- Third Degree Burns

(For detailed definitions, refer to TATA AIG Group Medicare policy wording on our website www.tataaig.com).

**తె6:** తీవ్రమైన వ్యాధి అంటే ఏమిటి?

పాలసీ నిబంధనల్లో నిర్వచించిన ప్రకారం, దిగువ పేర్కొన్నవి తీవ్రమైన వ్యాధిగా పరిగణించబడతాయి:

- అంధత్వం
- క్యాన్సర్
- ఓపెన్ చెస్ట్ CABG
- క్రాయిట్జ్ఫెల్డ్ జాకబ్ వ్యాధి

- కిడ్నీ వైఫల్యం (క్రమం తప్పకుండా డయాలిసిస్ అవసరమయ్యే పరిస్థితి)
- ఓపెన్ హార్ట్ వాల్వ్ మార్పిడి / మరమ్మతు
- ప్రధాన అవయవ మార్పిడి
- శాశ్వత లక్షణాలతో కూడిన మోటార్ న్యూరాన్ వ్యాధి
- కొనసాగుతున్న లక్షణాలతో కూడిన మల్టిపుల్ స్క్లెరోసిస్
- మొదటి హార్ట్ అటాక్ (నిర్దిష్ట తీవ్రత కలిగిన మయోకార్డియల్ ఇన్ఫార్షన్)
- అవయవాల శాశ్వత పక్షవాతం
- ప్రాథమిక పల్మనరీ హైపర్టెన్షన్
- ప్రోగ్రెసివ్ స్క్లెరోడెర్మా
- శాశ్వత లక్షణాలతో కూడిన స్ట్రోక్
- తృతీయ స్థాయి కాలిన గాయాలు

(వివరణాత్మక నిర్వచనాల కోసం, దయచేసి మా వెబ్సైట్ www.tataaig.com లో అందుబాటులో ఉన్న TATA AIG గ్రూప్ మెడికేర్ పాలసీ నిబంధనలను చూడండి.)

**E7:** What is Terminal Illness?

Terminal Illness is defined as an advanced or rapidly progressing incurable and un correctable medical condition, which in the opinion of the treating physician is highly likely to lead to death within the next six months.

**తె7:** తుదిదశ వ్యాధి అంటే ఏమిటి?

తుదిదశ వ్యాధి అనేది నయం చేయలేని మరియు సరిచేయలేని వైద్య పరిస్థితిగా, లేదా వేగంగా పురోగమించే తీవ్రమైన వైద్య స్థితిగా నిర్వచించబడుతుంది. చికిత్స చేస్తున్న వైద్యుని అభిప్రాయం ప్రకారం, ఈ పరిస్థితి వచ్చే ఆరు నెలలలో మరణానికి దారితీసే అత్యంత అవకాశముంటుంది.

**E8:** Can me and my spouse use the policy for more than ₹5 lakh?

The total base Sum Insured (SI) of ₹5 lakh is shared among all family members under the single policy. If your expenses go beyond the base Sum Insured and if the admission is for any Chronic, Terminal, or Critical illnesses, then you can utilize the Corporate Buffer (up to ₹5 lakh) with HR approval.

Example: Mr. & Mrs. X get hospitalized in the same policy year and they utilized complete 5 lakhs from policy. Need more coverage for ₹2,50,000 and the admission is related to - Chronic, Terminal, or Critical illnesses, Mr. X contacts HR and seek approval to use the Corporate Buffer.

**తె8:** నేను మరియు నా జీవిత భాగస్వామి రూ. 5 లక్షలకు మించి ఈ పాలసీని ఉపయోగించుకోవచ్చా?

రూ. 5 లక్షల ప్రాథమిక సమ్ ఇన్స్యూర్డ్ (SI) ఒకే పాలసీ కింద ఉన్న కుటుంబ సభ్యులందరికీ కలిపి వర్తిస్తుంది. మీ వైద్య ఖర్చులు ప్రాథమిక సమ్ ఇన్స్యూర్డ్ను మించిపోయినప్పుడు, అలాగే ఆసుపత్రిలో చేరిక దీర్ఘకాలిక, తుదిదశ లేదా తీవ్రమైన వ్యాధులకు సంబంధించినదైతే, HR ఆమోదంతో కార్పొరేట్ బఫర్ను (రూ. 5 లక్షల వరకు) వినియోగించుకోవచ్చు.

ఉదాహరణ: మిస్టర్ X మరియు మిసెస్ X ఒకే పాలసీ సంవత్సరంలో ఆసుపత్రిలో చేరి, పాలసీ కింద ఉన్న రూ. 5 లక్షల మొత్తాన్ని పూర్తిగా వినియోగించారు. అదనంగా రూ. 2,50,000 కవరేజ్ అవసరమై, ఆ ఆసుపత్రి చేరిక దీర్ఘకాలిక, తుదిదశ లేదా తీవ్రమైన వ్యాధులకు సంబంధించినదైతే, మిస్టర్ X HR ను సంప్రదించి కార్పొరేట్ బఫర్ను ఉపయోగించుకునేందుకు ఆమోదం పొందాలి.

**E9:** Is there any age limit to join the policy?

Age limit for Employees: up to 60 years & No Age limit for Retired employees & pensioners.

**తె9:** ఈ పాలసీలో చేరడానికి వయస్సు పరిమితి ఏమైనా ఉందా?

ఉద్యోగుల కోసం వయస్సు పరిమితి: గరిష్ఠంగా 60 సంవత్సరాలు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు మరియు పెన్షనర్లకు వయస్సు పరిమితి లేదు.

**E10:** Where do I download my e-cards/Health Card?

You can download e-cards/Health cards for yourself and your dependents instantly and paperless through the TATA AIG Mobile App.

Steps:

- Login to the TATA AIG Mobile App using your mobile number.
- Link your policy by entering your Employee ID, Policy Number, and Date of Birth.
- Go to “My Policies”.
- Click on your Company’s Name to download and share e-cards/Health Cards.

**తె10:** నేను నా ఈ-కార్డులు / హెల్త్ కార్డ్ను ఎక్కడ డౌన్లోడ్ చేసుకోవచ్చు?

మీరు మీకోసం మరియు మీపై ఆధారపడిన కుటుంబ సభ్యుల కోసం ఈ-కార్డులు / హెల్త్ కార్డులను TATA AIG మొబైల్ యాప్ ద్వారా వెంటనే మరియు పూర్తిగా పేపర్లెస్గా డౌన్లోడ్ చేసుకోవచ్చు.

దశలు:

- మీ మొబైల్ నంబర్ ఉపయోగించి TATA AIG మొబైల్ యాప్లో లాగిన్ అవ్వండి
- మీ ఉద్యోగి ఐడి, పాలసీ నంబర్ మరియు పుట్టిన తేదీ నమోదు చేసి మీ పాలసీని లింక్ చేయండి
- “మై పాలిసీస్కు” వెళ్లండి
- మీ కంపెనీ పేరుపై క్లిక్ చేసి ఈ-కార్డులు / హెల్త్ కార్డులను డౌన్లోడ్ చేసి షేర్ చేయండి

**E11:** When does my coverage start?

Your coverage begins from the policy start date mentioned in your policy document, which is 26-Jan-2026. All eligible medical expenses must occur within the policy period.

Claim incurred on and after policy start date will be paid under this policy.

**తె11:** నా కవరేజ్ ఎప్పుడు ప్రారంభమవుతుంది?

మీ పాలసీ డాక్యుమెంట్లో పేర్కొన్న పాలసీ ప్రారంభ తేదీ నుండి మీ కవరేజ్ ప్రారంభమవుతుంది, అది 26-జనవరి-2026.

అర్హత గల అన్ని వైద్య ఖర్చులు పాలసీ కాలవ్యవధిలోనే జరగాలి.

పాలసీ ప్రారంభ తేదీ నాడు లేదా ఆ తేదీ తరువాత జరిగిన క్లెయిమ్లు ఈ పాలసీ కింద చెల్లించబడతాయి.

**E12:** What is a pre-existing disease?

Pre-existing disease is any illness or condition you had before entering/enrolling the policy.

Example: Ongoing treatment/Medication for heart or kidney related etc.

**తె12:** ముందస్తుగా ఉన్న వ్యాధి అంటే ఏమిటి?

ముందస్తుగా ఉన్న వ్యాధి అనేది మీరు ఈ పాలసీలో చేరే ముందు / నమోదు చేసుకునే ముందు మీకు ఉన్న ఏదైనా వ్యాధి లేదా ఆరోగ్య పరిస్థితి.

ఉదాహరణ: హృదయ సంబంధిత వ్యాధులు, కిడ్నీ వ్యాధులకు సంబంధించి కొనసాగుతున్న చికిత్స / మందుల వినియోగం.

**E13:** Are pre-existing diseases covered?

Yes, pre-existing diseases are covered from policy start date. However, Cosmetic surgery, Self-inflicted injuries, Alcohol or drug abuse-related treatment and permanent exclusions specified are not covered.

**తె13:** ముందస్తుగా ఉన్న వ్యాధులు కవరేజ్లో ఉంటాయా?

అవును, ముందస్తుగా ఉన్న వ్యాధులు పాలసీ ప్రారంభ తేదీ నుంచే కవరేజ్లో ఉంటాయి. అయితే, సౌందర్య శస్త్రచికిత్సలు, స్వయంగా కలిగించుకున్న గాయాలు, మద్యం లేదా మత్తు పదార్థాల దుర్వినియోగానికి సంబంధించిన చికిత్సలు మరియు పాలసీలో శాశ్వతంగా మినహాయింపుగా పేర్కొన్న అంశాలు కవరేజ్లో ఉండవు.

**E14:** Are standard waiting periods waived? / Is waiting period waived off for planned/unplanned admissions in the policy?

Yes! As a privileged customer, all standard waiting periods—30 days, 1 year, 2 years, 3 years, and 4 years—are completely waived for you.

What does this mean:

Normally, you would wait for 30 days, 1 year, 2 years, 3 years, and 4 years before certain treatments or pre-existing conditions are covered.

With this waiver, you get instant access to coverage for: Pre-existing conditions, Specific surgeries like hernia or joint replacement and Other listed treatments

Example:

Hernia surgery → Usually after 2 years, now covered immediately.

Pre-existing diabetes → Usually after 3 years, now covered from Day 1.

**తె14:** ప్రామాణిక వేచి ఉండే కాలాలు మినహాయించబడ్డాయా? / ఈ పాలసీలో ప్రణాళికాబద్ధమైన / ప్రణాళికేతర ఆసుపత్రి చేరికలకు వేచి ఉండే కాలం మినహాయించబడిందా?

అవును. ప్రత్యేక హక్కులు కలిగిన కస్టమర్గా, మీకు వర్తించే అన్ని ప్రామాణిక వేచి ఉండే కాలాలు — 30 రోజులు, 1 సంవత్సరం, 2 సంవత్సరాలు, 3 సంవత్సరాలు మరియు 4 సంవత్సరాలు — పూర్తిగా మినహాయించబడ్డాయి.

దీనర్థం ఏమిటి:

సాధారణంగా, కొన్ని చికిత్సలు లేదా ముందస్తుగా ఉన్న వ్యాధులకు కవరేజ్ పొందడానికి 30 రోజులు, 1 సంవత్సరం, 2 సంవత్సరాలు, 3 సంవత్సరాలు మరియు 4 సంవత్సరాలు వేచి ఉండాల్సి ఉంటుంది.

ఈ మినహాయింపుతో, మీరు ముందస్తుగా ఉన్న వ్యాధులు, హెర్నియా లేదా జాయింట్ రీప్లేస్మెంట్ వంటి నిర్దిష్ట శస్త్రచికిత్సలు మరియు పాలసీలో పేర్కొన్న ఇతర చికిత్సలకు తక్షణ కవరేజ్ను పొందుతారు.

ఉదాహరణ:

హెర్నియా శస్త్రచికిత్స → సాధారణంగా 2 సంవత్సరాల తరువాత కవరేజ్ ఉంటుంది, ఇప్పుడు వెంటనే కవరేజ్ వర్తిస్తుంది.

ముందస్తుగా ఉన్న మధుమేహం → సాధారణంగా 3 సంవత్సరాల తరువాత కవరేజ్ ఉంటుంది, ఇప్పుడు మొదటి రోజు నుంచే కవరేజ్ వర్తిస్తుంది.

## B. Hospitalization Coverage & Limits | ఆసుపత్రి చికిత్స కవరేజ్ & పరిమితులు

**E15:** What are the room rent limits?

Room rent limit is the maximum amount we will pay per day during admission, room rent includes bed charges, nursing charges, duty doctor visits, and related services.

Normal Room: ₹5,000/day

ICU: ₹10,000/day

If you choose a room that costs more than this limit, you'll pay the extra amount yourself.

Smart Tip: Choose a shared room or single private room within the limit to save your Sum Insured for future treatments, instead of spending it on room rent.

**తె15:** ఆసుపత్రి గది అద్దె పరిమితులు ఏమిటి?

ఆసుపత్రి గది అద్దె పరిమితి అనేది ఆసుపత్రిలో చేరిన సమయంలో రోజుకు మేము చెల్లించే గరిష్ఠ మొత్తం. గది అద్దెలో బెడ్ చార్జీలు, నర్సింగ్ చార్జీలు, డ్యూటీ డాక్టర్ సందర్శన చార్జీలు మరియు సంబంధిత సేవలు కూడా కలిగి ఉంటాయి.

సాధారణ గది: రూ. 5,000 / రోజు

ICU: రూ. 10,000 / రోజు

ఈ పరిమితిని మించిన ఖర్చు గల గదిని మీరు ఎంచుకుంటే, అదనపు మొత్తాన్ని మీరు స్వయంగా చెల్లించాలి.

స్మార్ట్ సూచన: భవిష్యత్తు చికిత్సల కోసం మీ సమ్ ఇన్స్యూర్డ్ను ఆదా చేసుకోవాలంటే, గది అద్దెపై అధికంగా ఖర్చు చేయకుండా, పరిమితిలో ఉన్న షేర్డ్ రూమ్ లేదా సింగిల్ ప్రైవేట్ రూమ్ను ఎంచుకోవడం మంచిది.

**E16:** What does Proportionate Deduction mean?

Proportionate Deduction means reducing the approved claim amount when you choose a hospital room category higher than what your policy allows.

How it works: If your policy covers a room rent of ₹5,000/day, but you opt for a ₹10,000/day room:

Insurers apply proportionate deduction on all related expenses (doctor fees, surgery charges, etc.), not just the room rent.

This is because higher room categories often have higher associated costs.

**తె16:** ప్రపోర్షనేట్ డిడక్షన్ అంటే ఏమిటి?

ప్రపోర్షనేట్ డిడక్షన్ అనేది, మీ పాలసీ అనుమతించే గది కేటగిరీ కంటే ఎక్కువ ఖర్చు గల ఆసుపత్రి గదిని మీరు ఎంచుకున్నప్పుడు, ఆమోదించబడిన క్లెయిమ్ మొత్తాన్ని తగినంతగా తగ్గించడాన్ని సూచిస్తుంది.

ఇది ఎలా పనిచేస్తుంది: మీ పాలసీ రోజుకు రూ. 5,000 గది అద్దెను కవర్ చేస్తే, మీరు రోజుకు రూ. 10,000 గల గదిని ఎంచుకుంటే:

బీమా సంస్థలు గది అద్దెపై మాత్రమే కాకుండా, దానికి సంబంధించిన అన్ని ఖర్చులపై (డాక్టర్ ఫీజులు, శస్త్రచికిత్స ఖర్చులు మొదలైనవి) కూడా ప్రపోర్షనేట్ డిడక్షన్ను వర్తింపజేస్తాయి

కారణం ఏమిటంటే, అధిక కేటగిరీ గదులకు సాధారణంగా సంబంధిత ఖర్చులు కూడా ఎక్కువగా ఉంటాయి

**E17:** Does this policy have proportionated deduction?

No, this policy does NOT have proportionate deduction. This means your claim will not be reduced based on the room category chosen.

Scenario: Mrs. K's policy allows a room rent of ₹5,000/day, but she opts for a ₹7,000/day room.

In a regular policy, all related charges (doctor fees, surgery) would be proportionately reduced. Under this policy, Mrs. K pays only the difference in room rent (₹2,000/day), and the rest of the claim is paid in full as per eligibility.

**తె17:** ఈ పాలసీలో ప్రపోర్షనేట్ డిడక్షన్ ఉందా?

లేదు, ఈ పాలసీలో ప్రపోర్షనేట్ డిడక్షన్ లేదు. అంటే, మీరు ఎంచుకున్న గది కేటగిరీ ఆధారంగా మీ క్లెయిమ్ మొత్తాన్ని తగ్గించరు.

సందర్భం: మిసెస్ K యొక్క పాలసీ రోజుకు రూ. 5,000 గది అద్దెను అనుమతిస్తుంది, అయితే ఆమె రోజుకు రూ. 7,000 గల గదిని ఎంచుకున్నారు.

సాధారణ పాలసీలో అయితే, సంబంధిత అన్ని ఖర్చులు (డాక్టర్ ఫీజులు, శస్త్రచికిత్స ఖర్చులు మొదలైనవి) తగినంతగా తగ్గించబడతాయి. కానీ ఈ పాలసీ కింద, మిసెస్ K గది అద్దెలో ఉన్న తేడా (రూ. 2,000 / రోజు) మాత్రమే చెల్లిస్తారు, మిగిలిన క్లెయిమ్ మొత్తం అర్హత ప్రకారం పూర్తిగా చెల్లించబడుతుంది.

**E18:** What is a day-care procedure?

A treatment or surgery that doesn't require 24-hour hospital stay—you get admitted and discharged on the same day.

Examples: Cataract surgery, Dialysis, Chemotherapy, Minor fracture treatment etc

Smart Tip: Choosing day-care procedures instead of full hospitalization (when medically recommended) helps you save your Sum Insured for future major treatments.

**తె18:** డే-కేర్ ప్రొసీజర్ అంటే ఏమిటి?

డే-కేర్ ప్రొసీజర్ అనేది 24 గంటలు ఆసుపత్రిలో ఉండాల్సిన అవసరం లేని చికిత్స లేదా శస్త్రచికిత్స. అంటే మీరు అదే రోజున ఆసుపత్రిలో చేరి, అదే రోజున డిశ్చార్జ్ అవుతారు.

ఉదాహరణలు: క్యాటరాక్ట్ (శుక్లం శస్త్రచికిత్స), డయాలిసిస్, కీమోథెరపీ, చికిత్స మొదలైనవి.

స్మార్ట్ సూచన: వైద్యపరంగా సిఫారసు చేసినప్పుడు పూర్తి ఆసుపత్రి వసతికి బదులుగా డే-కేర్ ప్రొసీజర్లను ఎంచుకోవడం వల్ల, భవిష్యత్తులో పెద్ద చికిత్సల కోసం మీ సమ్ ఇన్స్యూర్డ్ను ఆదా చేసుకోవచ్చు.

**E19:** Is day-care procedures covered?

Yes! Your policy covers 541 day-care procedures. Click here to view the listed day-care procedures.

What's not covered: OPD consultations, Routine health check-ups, Prescription medicines outside hospitalization etc

**తె19:** డే-కేర్ ప్రొసీజర్లు కవరేజ్లో ఉన్నాయా?

అవును. మీ పాలసీ కింద 541 డే-కేర్ ప్రొసీజర్లు కవరేజ్లో ఉన్నాయి. జాబితాలో ఉన్న డే-కేర్ ప్రొసీజర్లను చూడడానికి Click here ను క్లిక్ చేయండి.

ఏవి కవరేజ్లో లేవు: OPD(అవుట్-పేషెంట్) సంప్రదింపులు, సాధారణ ఆరోగ్య పరీక్షలు, ఆసుపత్రి చేరిక (అడ్మిషన్) లేకుండా తీసుకునే ప్రిస్క్రిప్షన్ మందులు మొదలైనవి.

**E20:** What does pre-hospitalization mean, and how long is it covered?

Pre-hospitalization refers to medical expenses incurred before admission to the hospital, such as consultations, diagnostic tests, and medicines related to the illness or injury for which you are hospitalized.

Under Tata AIG policy, these expenses are covered for up to 30 days prior to admission, provided the main hospitalization claim is admissible under the policy terms.

**తె20:** ప్రీ-హాస్పిటలైజేషన్ అంటే ఏమిటి, మరియు ఇది ఎంత కాలం వరకు కవరేజ్లో ఉంటుంది?

ప్రీ-హాస్పిటలైజేషన్ అనేది ఆసుపత్రిలో చేరే ముందు అయ్యే వైద్య ఖర్చులను సూచిస్తుంది; ఉదాహరణకు, మీరు ఆసుపత్రిలో చేరిన అనారోగ్యం లేదా గాయానికి సంబంధించి జరిగే కన్సల్టేషన్లు, రక్త పరీక్షలు, మరియు మందుల ఖర్చులు.

TATA AIG పాలసీ ప్రకారం, ప్రధాన హాస్పిటలైజేషన్ క్లెయిమ్ పాలసీ నియమ నిబంధనల ప్రకారం అర్హత పొందిన (అడ్మిసిబుల్) క్లెయిమ్ అయితే, ఈ ఖర్చులు అడ్మిషన్కు ముందు గరిష్ఠంగా 30 రోజులు వరకు కవరేజ్లో ఉంటాయి.

**E21:** I was discharged after surgery. Will my follow-up expenses be covered?

Post-hospitalization refers to medical expenses incurred after discharge, such as follow-up consultations, diagnostic tests, and medicines related to the same illness or treatment.

Under Tata AIG policy, these expenses are covered for up to 60 days after discharge, only if the main hospitalization claim is admissible under the policy terms.

Example: If you were hospitalized for a knee surgery and discharged on 1st Mar, your follow-up investigations, consultations and medicines until 1st May will be covered, provided your hospitalization claim was approved.

**తె21:** శస్త్రచికిత్స తర్వాత నేను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాను. నా ఫాలో-అప్ ఖర్చులు కవరేజ్లోకి వస్తాయా?

పోస్ట్-హాస్పిటలైజేషన్ అనేది ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తర్వాత జరిగిన వైద్య ఖర్చులను సూచిస్తుంది. ఉదాహరణకు, అదే వ్యాధి లేదా చికిత్సకు సంబంధించిన ఫాలో-అప్ సంప్రదింపులు, రక్త పరీక్షలు మరియు మందుల ఖర్చులు.

TATA AIG పాలసీ కింద, ప్రధాన హాస్పిటలైజేషన్ క్లెయిమ్ పాలసీ నిబంధనల ప్రకారం అర్హత గలదిగా ఆమోదించబడినప్పుడు మాత్రమే డిశ్చార్జ్ అయిన తర్వాత గరిష్టంగా 60 రోజుల వరకు జరిగిన ఈ ఖర్చులు కవరేజ్లో ఉంటాయి.

ఉదాహరణ: మీరు మోకాలి శస్త్రచికిత్స కోసం ఆసుపత్రిలో చేరి 1-మార్చి న డిశ్చార్జ్ అయితే, మీ హాస్పిటలైజేషన్ క్లెయిమ్ ఆమోదించబడినట్లయితే, 1-మే వరకు జరిగే ఫాలో-అప్ పరీక్షలు, సంప్రదింపులు మరియు మందుల ఖర్చులు కవరేజ్లో ఉంటాయి.

**E22:** Does the policy cover organ donor expenses?

Yes! This policy covers medical and surgical expenses for the organ donor when the insured person is the recipient, up to the Sum Insured.

Conditions:

- The organ donation must comply with The Transplantation of Human Organs Act
- The insured person's hospitalization claim is accepted under the policy
- Donor expenses are admissible only where an TATA AIG Insured Person is the recipient

Example: If you undergo a kidney transplant, the donor's surgery and related medical costs are covered within your ₹5 lakh Sum Insured.

**తె22:** ఈ పాలసీ అవయవ దాతకు సంబంధించిన ఖర్చులను కవరేజ్ చేస్తుందా?

అవును. ఈ పాలసీ కింద, బీమా పొందిన వ్యక్తి అవయవ స్వీకర్త అయినప్పుడు, అవయవ దాతకు సంబంధించిన వైద్య మరియు శస్త్రచికిత్స ఖర్చులు సమ్ ఇన్స్యూర్డ్ పరిమితి వరకు కవరేజ్లో ఉంటాయి.

నిబంధనలు:

- అవయవ దానం ద ట్రాన్స్ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గన్స్ యాక్ట్ కు అనుగుణంగా ఉండాలి.
- బీమా పొందిన వ్యక్తికి సంబంధించిన హాస్పిటలైజేషన్ క్లెయిమ్ పాలసీ కింద ఆమోదించబడాలి.
- అవయవ దాత ఖర్చులు TATA AIG బీమా పొందిన వ్యక్తి అవయవ స్వీకర్త అయిన సందర్భాల్లో మాత్రమే అర్హత కలిగి ఉంటాయి.

ఉదాహరణ: మీరు కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నట్లయితే, అవయవ దాతకు సంబంధించిన శస్త్రచికిత్స మరియు సంబంధిత వైద్య ఖర్చులు మీ రూ. 5 లక్షల సమ్ ఇన్స్యూర్డ్ పరిమితిలో కవరేజ్ చేయబడతాయి.

**E23:** Does the policy cover treatment related to alcohol consumption?

No. Medical expense/Treatment for Alcoholism, drug or substance abuse or any addictive condition and consequences thereof. is not covered under the policy.

**తె23:** మద్యం సేవనానికి సంబంధించిన చికిత్సను ఈ పాలసీ కవరేజ్ చేస్తుందా?

లేదు. మద్యం, మత్తు పదార్థాల వినియోగం లేదా ఏదైనా దురలవాట్లకు సంబంధిత పరిస్థితులు మరియు వాటి వల్ల కలిగే పరిణామాలకు సంబంధించిన వైద్య ఖర్చులు / చికిత్సలు ఈ పాలసీ కింద కవరేజ్లో ఉండవు.

**E24:** Are congenital internal diseases covered?

Yes! Congenital internal diseases (conditions present from birth inside the body) are covered.

What does this mean: These are internal birth-related conditions like: Heart defects, Kidney malformations

Important: While these are covered, cosmetic procedures, plastic surgery, and treatments for external congenital anomalies (like cleft lip correction) are NOT covered under the policy.

**తె24:** జన్మత అంతర్గత వ్యాధులు కవరేజ్లో ఉన్నాయా?

అవును. జన్మత అంతర్గత వ్యాధులు (శరీరం లోపల జననం నుంచే ఉన్న పరిస్థితులు) కవరేజ్లో ఉంటాయి.

దీనర్థం ఏమిటి: ఇవి జననం నుంచే ఉన్న అంతర్గత పరిస్థితులు. ఉదాహరణకు: గుండె లోపాలు, కిడ్నీ లోపాలు.

ముఖ్య గమనిక: ఇవి కవరేజ్లో ఉన్నప్పటికీ, సౌందర్య చికిత్సలు, ప్లాస్టిక్ సర్జరీలు మరియు బాహ్య జన్మత లోపాలకు సంబంధించిన చికిత్సలు (ఉదాహరణకు చీలిన పెదవి సరిదిద్దు శస్త్రచికిత్స) ఈ పాలసీ కింద కవరేజ్లో ఉండవు.

**E25:** Is AYUSH treatment covered?

Yes! AYUSH treatments are covered when:

- You are admitted to a government-recognized hospital or Ayurvedic medical college
- Treatment is prescribed by a registered AYUSH practitioner

What's NOT covered: Spa therapies, Water therapy and similar wellness treatments

Important: Claims will be assessed as per IRDAI guidelines and benchmark rates published by the Ministry of AYUSH. For details, refer to Annexure B for AYUSH Benefit on our website: www.tataaig.com.

**తె25:** AYUSH చికిత్స కవరేజ్లో ఉందా?

అవును. క్రింది పరిస్థితుల్లో AYUSH చికిత్సలు కవరేజ్లో ఉంటాయి:

- మీరు ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆసుపత్రి లేదా ఆయుర్వేద వైద్య కళాశాలలో చేరినప్పుడు.
- నమోదు అయిన AYUSH వైద్యు డు చికిత్సను సూచించినప్పుడు.

ఏవి కవరేజ్లో లేవు: స్పా చికిత్సలు, వాటర్ థెరపీ మరియు అలాంటి వెల్నెస్ చికిత్సలు.

ముఖ్య గమనిక: క్లెయిమ్లు IRDAI మార్గదర్శకాలు మరియు AYUSH మంత్రిత్వ శాఖ ప్రచురించిన బెంచ్మార్క్ రేట్ల ప్రకారం అంచనా వేయబడతాయి. మరిన్ని వివరాల కోసం, మా వెబ్సైట్ www.tataaig.com లో ఉన్న AYUSH ప్రయోజనాలకు సంబంధించిన అనెగ్జర్ B ను చూడండి.

**E26:** Are Hernia and Hysterectomy covered?

Yes! As a privileged customer, both Hernia and Hysterectomy treatments are covered without any sub-limit, meaning you can claim the full cost up to your Sum Insured.

**తె26:** హెర్నియా మరియు హిస్టరెక్టమీ (గర్భాశయం తొలగింపు శస్త్రచికిత్స) కవరేజ్లో ఉన్నాయా?

అవును. ప్రత్యేక హక్కులు కలిగిన కస్టమర్గా, హెర్నియా మరియు హిస్టరెక్టమీ (గర్భాశయం తొలగింపు శస్త్రచికిత్స) చికిత్సలు ఎటువంటి ఉప-పరిమితులు లేకుండా కవరేజ్లో ఉంటాయి. అంటే మీరు మీ సమ్ ఇన్స్యూర్డ్ పరిమితి వరకు పూర్తి ఖర్చును క్లెయిమ్ చేయవచ్చు.

**E27:** Is dialysis covered?

Yes, dialysis is covered. However, CAPD (Peritoneal Dialysis at home) is excluded.

**తె27:** డయాలిసిస్ కవరేజ్లో ఉందా?

అవును, డయాలిసిస్ కవరేజ్లో ఉంది. అయితే, CAPD (ఇంట్లో చేసే పెరిటోనియల్ డయాలిసిస్) కవరేజ్లో లేదు.

**E28:** Is cataract surgery covered?

Yes, up to ₹50,000 per eye.

**తె28:** క్యాటరాక్ట్ (శుక్లం) శస్త్రచికిత్స కవరేజ్లో ఉందా?

అవును, ఒక్కో కన్నుకు గరిష్ఠంగా రూ. 50,000 వరకు కవరేజ్ ఉంటుంది.

**E29:** Can I undergo cataract surgery for both eyes? Is there any sub-limit? Does this apply to spouse, parents, and other insured members?

Yes, you can go for both eyes - ₹50,000 per eye. This limit applies per eye, per insured member under the policy (self, spouse and parents).

**తె29:** నేను రెండు కళ్లకు కాటరాక్ట్ శస్త్రచికిత్స చేయించుకోవచ్చా? ఉప-పరిమితి ఏమైనా ఉందా? ఇది జీవిత భాగస్వామి, తల్లిదండ్రులు మరియు ఇతర బీమా పొందిన సభ్యులకు వర్తిస్తుందా?

అవును, మీరు రెండు కళ్లకు శస్త్రచికిత్స చేయించుకోవచ్చు – ఒక్కో కన్నుకు రూ. 50,000 వరకు. ఈ పరిమితి పాలసీ కింద బీమా పొందిన ప్రతి సభ్యుడికి, ప్రతి కన్నుకు వర్తిస్తుంది (స్వయం, జీవిత భాగస్వామి మరియు తల్లిదండ్రులు).

**E30:** What are ambulance charge limits?

Ambulance charges are covered up to ₹2,500 per incident/hospitalization. We will cover expenses incurred for transporting the insured person in a registered ambulance:

- To a hospital for admission in case of an emergency, or
- From one hospital to another hospital for better medical facilities and treatment.

This is subject to the limit specified above and is payable only if the claim is admissible under In-patient or Day-care treatment sections.

Please note: Transportation from hospital to home is NOT covered under the policy.

**తె30:** అంబులెన్స్ చార్జీల పరిమితులు ఏమిటి?

అంబులెన్స్ చార్జీలు ఒక్కో సంఘటన / హాస్పిటలైజేషన్కు గరిష్ఠంగా రూ. 2,500 వరకు కవరేజ్లో ఉంటాయి. నమోదిత అంబులెన్స్ ద్వారా బీమా పొందిన వ్యక్తిని రవాణా చేయడానికి అయిన ఖర్చులను మేము కవర్ చేస్తాము:

- అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రిలో చేరడానికి, లేదా
- మెరుగైన వైద్య సౌకర్యాలు మరియు చికిత్స కోసం ఒక ఆసుపత్రి నుండి మరొక ఆసుపత్రికి తరలించడానికి.

ఇది పై పేర్కొన్న పరిమితికి లోబడి ఉంటుంది మరియు ఇన్-పేషెంట్ లేదా డే-కేర్ చికిత్స విభాగాల కింద క్లెయిమ్ అర్హత గలదైనప్పుడు మాత్రమే చెల్లించబడుతుంది.

దయచేసి గమనించండి: ఆసుపత్రి నుండి ఇంటికి రవాణా చేయడానికి అయ్యే ఖర్చులు ఈ పాలసీ కింద కవరేజ్లో ఉండవు

## C. Maternity & New born | ప్రసూతి & నవజాత శిశువు

**E31:** Are maternity expenses covered?

Yes, maternity expenses are covered under the policy with waiver of 9 months waiting period:

Normal Delivery: Up to ₹50,000

LSCS (C-section): Up to ₹75,000

Example: If you undergo a C-section delivery, Tata AIG will cover expenses up to ₹75,000 under the maternity benefit. If your hospital bill is ₹90,000, you will need to pay the remaining ₹15,000 out of pocket.

**తె31:** ప్రసూతి ఖర్చులు కవరేజ్లో ఉన్నాయా?

అవును, 9 నెలల వేచి ఉండే కాలం మినహాయింపుతో ప్రసూతి ఖర్చులు ఈ పాలసీ కింద కవరేజ్లో ఉంటాయి:

సాధారణ ప్రసవం: గరిష్ఠంగా రూ. 50,000 వరకు

సి-సెక్షన్ ప్రసవం: గరిష్ఠంగా రూ. 75,000 వరకు

ఉదాహరణ: మీరు సి-సెక్షన్ ద్వారా ప్రసవం చేయించుకుంటే, ప్రసూతి ప్రయోజనం కింద TATA AIG గరిష్ఠంగా రూ. 75,000 వరకు ఖర్చులను కవరేజ్ చేస్తుంది. మీ ఆసుపత్రి బిల్లు రూ. 90,000 అయితే, మిగిలిన రూ. 15,000ను మీరు స్వయంగా చెల్లించాలి.

**E32:** Are pre- and post-natal expenses covered?

Yes, these expenses are covered within the maternity limit for both IPD (In-patient) and OPD (Out-patient) treatments. Claims for pre- and post-natal expenses will be processed only after delivery, provided the maternity claim is admissible under Tata AIG policy terms.

**తె32:** ప్రసవానికి ముందు మరియు తరువాతి ఖర్చులు కవరేజ్లో ఉన్నాయా?

అవును, ఈ ఖర్చులు IPD (ఇన్-పేషెంట్) మరియు OPD (అవుట్-పేషెంట్) చికిత్సలకు సంబంధించి ప్రసూతి పరిమితి లోపల కవరేజ్లో ఉంటాయి. TATA AIG పాలసీ నిబంధనల ప్రకారం ప్రసూతి క్లెయిమ్ అర్హత గలదైతే మాత్రమే, ప్రసవం పూర్తైన తర్వాత ప్రీ-నాటల్ మరియు పోస్ట్-నాటల్ ఖర్చుల క్లెయిమ్లు ప్రాసెస్ చేయబడతాయి.

**E33:** I just delivered my baby. Will the expenses for my new born from Day-1 be covered? Is there any sub-limit?

Yes, Baby Day-1 expenses are covered:

- Within the maternity limit
- Additionally, coverage is available up to the family Sum Insured (SI) limit on an IPD basis in case of hospitalization

Note: The maternity claim must be admissible under Tata AIG policy terms for Baby Day-1 coverage to apply.

**తె33:** నేను ఇప్పుడే బిడ్డను ప్రసవించాను. డే-1 నుంచే నా పుట్టిన శిశువుకు సంబంధించిన ఖర్చులు కవరేజ్లో ఉంటాయా? ఏదైనా ఉప-పరిమితి ఉందా?

అవును, మొదటి రోజు నుంచే శిశువు ఖర్చులు కవరేజ్లో ఉంటాయి:

- ప్రసూతి పరిమితి లోపల
- అదనంగా, ఆసుపత్రిలో చేరిక జరిగితే, IPD (ఇన్-పేషెంట్) ప్రాతిపదికన కుటుంబ సమ్ ఇన్స్యూర్డ్ (SI) పరిమితి వరకు కవరేజ్ అందుబాటులో ఉంటుంది.

గమనిక: మొదటి రోజు శిశువు కవరేజ్ వర్తించాలంటే, TATA AIG పాలసీ నిబంధనల ప్రకారం ప్రసూతి క్లెయిమ్ అర్హత గలదిగా ఉండాలి.

## D. Network, Cashless & Valued Provider Network (VPN) | నెట్‌వర్క్, క్యాష్‌లెస్ & వ్యాల్యూడ్ ప్రొవైడర్ నెట్‌వర్క్

**E34:** What is a network hospital?

A network hospital is a hospital that has a tie-up or agreement with us to provide cashless treatment. This means:

- If you are admitted to a network hospital, you don't have to pay the entire bill upfront
- We directly settle the approved claim amount with the hospital (subject to policy terms and conditions)
- You only pay for expenses not covered under your policy (like consumables, non-medical items or exclusions)

**తె34:** నెట్వర్క్ ఆసుపత్రి అంటే ఏమిటి?

నెట్వర్క్ ఆసుపత్రి అనేది క్యాష్లెస్ చికిత్సను అందించడానికి మా సంస్థతో ఒప్పందం లేదా టై-అప్ కలిగి ఉన్న ఆసుపత్రి. దీని అర్థం:

- మీరు నెట్వర్క్ ఆసుపత్రిలో చేరినట్లయితే, మొత్తం ఆసుపత్రి బిల్లును ముందుగా చెల్లించాల్సిన అవసరం ఉండదు.
- పాలసీ నియమ నిబంధనలకు లోబడి, ఆమోదించబడిన క్లెయిమ్ మొత్తాన్ని మేము నేరుగా ఆసుపత్రికి చెల్లిస్తాము.

మీ పాలసీ కింద కవరేజ్లో లేని ఖర్చులు మాత్రమే (ఉదాహరణకు కన్స్యూమబుల్స్, నాన్-మెడికల్ అంశాలు లేదా మినహాయింపులు) మీరు స్వయంగా చెల్లించాలి.

**E35:** How do I understand the difference between network and non-network hospitals?

| Feature | Network Hospital | Non-network hospital |
|---|---|---|
| Cashless Facility | Guaranteed | Possible, subject to hospital's acceptance and insurer approval |
| Claim Process | Faster and hassle-free | Usually reimbursement; cashless only if both parties agree |
